Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 266
పేజీలు : 3
శుక్రవారం 24.04.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## కార్మికులు క్షణికావేశంలో నిర్ణయాలు

- పలుచోట్ల ఆత్మహత్యాయత్నంలు



**టీ మీడియా ,ఏప్రిల్ 23, హైదరాబాద్ బ్యూరో :** ఆర్టీసీ సమ్మె లో ఉన్న కార్మికులు క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకొంటున్నారు. పలుచోట్ల ఆత్మహత్యాయత్నం లు చేసారు .భద్రాచలం డిపో డ్రైవర్ లింగారెడ్డి ఆత్మహత్యా యత్నం చేశాడు. ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వ ఉదాసీన వైఖరిని నిరసిస్తూ డ్రైవర్ లింగారెడ్డి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. వెంటనే లింగారెడ్డిని ఖమ్మంలోని ఇండస్ ఆస్పత్రికి తరలించారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన కాసేపటికే నల్గొండ జిల్లా మిర్యాలగూడలో మరో డ్రైవర్ ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్యహత్యకు యత్నించాడు. మిర్యాలగూడ డిపోలో ఆర్టీసీ డ్రైవర్‌గా పని చేస్తున్న వెంకన్న నల్గొండ డిపో వద్ద ఆర్టీసీ సమ్మెలో పాల్గొన్న వెంకన్న, తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేరుస్తుందో లేదో అనే మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే పోలీసులు, తోటి ఆర్టీసీ కార్మికులు అడ్డుకొని ఆసుపత్రికి తరలించారు.

# ఆర్టీసీ సమ్మెపై మంత్రుల కీలక ప్రకటన



## మంత్రివర్గ సమావేశం కీలక నిర్ణయాలు

**టీ మీడియా ,ఏప్రిల్ 23, హైదరాబాద్ బ్యూరో :** సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆర్టీసీ సమ్మెపై రేపు కార్మికులతో మాట్లాడాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రులను ఆదేశించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలోని మంత్రుల బృందం కార్మిక సంఘాలతో చర్చలు జరపనుంది. కేబినెట్ సమావేశంలో సమ్మెపై ప్రధానంగా చర్చ జరిగింది. నర్సంపేట, నల్గొండ ఘటనల నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు ఎలాంటి తొందర పాటు నిర్ణయాలు తీసుకోవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రాణాలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదని కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో దృష్టి పెట్టిందని సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగాడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రులు ఆర్టీసీ కార్మిక సంఘాలను పిలిచి మాట్లాడాలని ఆదేశించారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అజెండాలో ఆర్టీసీ సమ్మె కీలక అంశంగా చర్చించినట్లు కేబినెట్ భేటీ అనంతరం మంత్రులు తెలిపారు. శుక్రవారం (ఏప్రిల్ 24) ఆర్టీసీ కార్మికులతో చర్చ జరపాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోలో చర్చలు ఉంటాయన్నారు.

### .మంత్రి పొన్నం కామెంట్స్

నేతలతో చర్చలు జరపాలని మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. 2014 నుంచి 2023 వరకు ఉన్న పరిస్థితి.. ఇప్పుడు ఉన్న పరిస్థితుల గురించి ఆలోచించాలి. పీఆర్సీ కావొచ్చు.. విలీనం కావొచ్చు.. ఇది అధికారుల కమిటీ చెప్పాల్సి ఉంది. కార్మికులు ఎవరూ తొందర పడొద్దు..కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం సానుకూలంగా ఉంది. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సుల వలన ఎలాంటి ఉద్యోగాలు తీసేసే ప్రసక్తే లేదు. కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది..మంత్రి శ్రీధర్ బాబు కామెంట్స్:కేబినెట్ లో ఆర్టీసీ సమ్మె గురించి చర్చించాంకార్మికులు సంయమనం పాటించాలివెంటనే చర్చలకు ముందుకు రావాలితెలంగాణ రాష్ట్రం సాధించడంలో మీది పెద్ద పాత్ర..ఇది మీ ప్రభుత్వం.. సమస్యలు పరిష్కరిస్తాంకార్మికులు.. మీ కుటుంబాలకు అన్యాయం చేయొద్దుక్షణికావేశంతో ఫ్యామిలీలను రోడ్డున పడేయొద్దుకార్మికులు ఎలాంటి







తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దుచర్చలకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాంమంత్రి దామోదర:మా ప్రభుత్వానికి కమిట్ మెంట్ ఉందికేబినెట్ అజెండాలో మీ అంశం ఉంది.ఏ సమస్య అయినా చర్చల ద్వారానే పరిష్కారంకేబినెట్ మొత్తం విజ్ఞప్తి చేస్తోందికార్మికులు చర్చలకు రావాలిడిప్యూటీ సీఎం నేతృత్వంలో చర్చలుంటాయి.

### నిర్మానుష్యంగా ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్ల

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రెండో రోజూ ఆర్టీసీ కార్మికులు సమ్మెను కొనసాగిస్తున్నారు. తమ సమస్యల పరిష్కారం, డిమాండ్ల సాధన కోసం బుధవారం నుంచి ఆర్టీసీ జేఏసీ సమ్మె చేపట్టింది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు విధులకు దూరంగా ఉండటంతో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. జిల్లాల్లో పలు ప్రాంతాల్లో బస్సులు పాక్షికంగా నడుస్తున్నప్పటికీ ఇబ్బందులు తప్పడం లేదు. ఆర్టీసీ యాజమాన్యం కొన్ని జిల్లాల్లో పలు ప్రాంతాల్లో అద్దె బస్సులను రోడ్డెక్కించినా, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఎలక్ట్రిక్ బస్సులు, ప్రైవేటు బస్సులను ఆర్టీసీ అధికారులు ఔట్ సోర్సింగ్ సిబ్బందితో నడిపిస్తున్నారు.

### ప్రయాణ ధరలు పెంచుతున్న ప్రైవేటు వాహనాలు

కొన్ని జిల్లాల్లో పలుచోట్ల ఉదయం నుంచే డిపోల వద్ద కార్మికులు బైఠాయించి నిరసన తెలుపుతున్నారు. పలు ప్రాంతాల్లో ఆర్టీసీ అద్దె బస్సులను కార్మికులు అడ్డుకుంటున్నారు. కార్మికుల ధర్నాకు వివిధ పార్టీల నాయకులు ఇప్పటికే మద్దతు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేక ఆటోలు, క్యాబ్‌లను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా ప్రైవేటు వాహనదారులు ఛార్జీలు పెంచడంతో వాపోతున్నారు. ఎక్కువగా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, విద్యార్థులు, దినసరి కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. తమ డిమాండ్లపై హామీ ఇచ్చే వరకు సమ్మె కొనసాగిస్తామని కార్మికులు తేల్చి చెబుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో ఆర్టీసీ డిపోల వద్ద పోలీసుల బందోబస్తు నిర్వహిస్తున్నారు.

### నిర్మానుష్యంగా ఎంజీబీఎస్, జేబీఎస్

హైదరాబాద్ జంటనగరాల్లో రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. ఎంజీబీఎస్, జేబీఎస్ ప్రాంగణాల నుంచి ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కలేదు. ప్రయాణికులు లేక ఎంజీబీఎస్, జేబీఎస్‌లు నిర్మానుష్యంగా మారాయి. ఆర్టీసీ తలపెట్టిన సమ్మె తెలియక ఎంజీబీఎస్, జేబీఎస్‌కు కొందరు ప్రయాణికులు వస్తున్నారు. ఎంజీబీఎస్, జేబీఎస్‌లో గంటల తరబడి వేచి చూస్తున్నారు. బస్సులు రాకపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. ఎంజీబీఎస్ నుంచి స్వల్ప స్థాయిలో అద్దె బస్సులు నడుస్తున్నాయి. హైదరాబాద్‌లో ప్రయాణికులు ఎక్కువగా ఎంఎంటీఎస్, మెట్రో రైళ్లను ఆశ్రయిస్తోన్నారు. ఎంజీబీఎస్ నుంచి పొరుగు రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర బస్సులు నడుస్తున్నాయి.

### వరంగల్‌లో ఎక్కడికక్కడ బస్సులు

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తొమ్మిది డిపోల్లో నిలిచిపోయిన 600 బస్సులు నిలిచిపోయాయి. పలు బస్టాండ్‌ల వద్ద పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. హనుమకొండ జిల్లాలోని పరకాల ఆర్టీసీ డిపో ఎదుట కార్మికుల నిరసన చేపట్టారు. బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారుల ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఆర్టీసీ కార్మికులు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 11 డిపోల ఎదుట ఆర్టీసీ కార్మికుల సమ్మె చేస్తున్నారు. కరీంనగర్ పరిధిలోని డిపోల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం అధికారులు అద్దె ఎలక్ట్రిక్ బస్సులను నడిపిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. కామారెడ్డి డిపో ముందు భారీగా పోలీసులు మోహరించారు. పోలీసుల పహారా నడుమ అద్దె బస్సులను అధికారులు నడిపిస్తున్నారు. కామారెడ్డి బస్టాండ్ వద్ద కార్మికుల టెంటును పోలీసులు తొలగించారు.

### పోలీసులకు కార్మికులుకు వాగ్వాదం

నల్గొండ, మిర్యాలగూడ డిపోల ముందు ఆర్టీసీ కార్మికుల ధర్నా చేశారు. బీఆర్‌టీయూ, బీఆర్ఎస్‌వీ నాయకులు ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపారు. డిపోల నుంచి వెళ్తున్న ప్రైవేటు బస్సులను కార్మికులు అడ్డుకోగా పోలీసులు, కార్మికులకు మధ్య వాగ్వాదం చెలరేగింది. సూర్యాపేటలో ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. ప్రైవేటు సిబ్బందితో నడిపిస్తున్న బస్సులను ఆర్టీసీ కార్మికులు అడ్డుకుంటున్నారు.

### కార్మికుల ర్యాలీ

ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్లను నెరవేర్చాలని తలపెట్టిన సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్? జిల్లాలోని మంచిర్యాల డిపోలో ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడా నిలిచిపోయాయి. తమ సమస్యలపై ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు మంచిర్యాల ఆర్టీసీ డిపో నుంచి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో తమ న్యాయమైన డిమాండ్ నెరవేర్చాలని, నినాదాలు చేశారు.

# రేషన్ కార్డుదారులకు బిగ్ షాక్...

- లక్షల కార్డులు రద్దు





**టీ మీడియా ,ఏప్రిల్ 23, హైదరాబాద్ బ్యూరో :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతోంది. ఇందులో భాగంగా, రేషన్ కార్డు వినియోగదారులందరికీ 'ఈ-కేవైసీ' ప్రక్రియను ప్రభుత్వం తప్పనిసరి చేసింది. గతంలో రేషన్ కార్డుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి, అనర్హులను తొలగించడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. చాలా మంది లబ్ధిదారులు తమ కార్డులలో వివరాలను అప్‌డేట్ చేయకపోవడం వల్ల రేషన్ నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే లక్షలాది కార్డులు నిబంధనలు పాటించని కారణంగా రద్దు చేశారు. కాబట్టి, ప్రభుత్వం అందించే ఉచిత లేదా రాయితీ బియ్యం, ఇతర సరుకులను నిరంతరాయంగా పొందాలంటే.. ప్రతి కార్డుదారుడు తమ ఆధార్ వివరాలను రేషన్ కార్డుతో అనుసంధానించి.. వేలిముద్రల ద్వారా ధృవీకరణ పూర్తి చేసుకోవడం అత్యవసరం. రేషన్ కార్డులో పేరున్న ప్రతి వ్యక్తి బ్రతికే ఉన్నారా లేదా? ఒకే వ్యక్తికి రెండు చోట్ల కార్డులు ఉన్నాయా? అనే విషయాలను నిర్ధారించుకోవడానికి ఈ ప్రక్రియ ఉపయోగపడుతుంది. ఇది పారదర్శకతను పెంచుతుంది. కార్డుదారులు తమ సమీపంలోని రేషన్ దుకాణానికి వెళ్లి, అక్కడి డీలర్ వద్ద ఉన్న ఈ-పోస్ యంత్రం ద్వారా తమ వేలిముద్రలను వేయాలి. దీనినే బయోమెట్రిక్ అథెంటికేషన్ అంటారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయని వారి పేర్లను కార్డు నుంచి తొలగించే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో మొత్తం కార్డునే రద్దు చేసే అధికారం అధికారులకు ఉంటుంది. ఇప్పటికే క్షేత్రస్థాయి పరిశీలనలో ఈ-కేవైసీ అప్‌డేట్ చేయని కారణంతో దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో బోగస్ కార్డులను అధికారులు గుర్తించి తొలగించారు. మీరు ప్రస్తుతం మీ ఊరిలో లేకపోయినా, 'వన్ నేషన్ -- వన్ రేషన్ కార్డ్' పథకం ద్వారా మీరు ఉన్న చోటే దగ్గరలోని రేషన్ షాపులో కేవైసీ పూర్తి చేసుకునే వెసులుబాటు ఉంది. ఇప్పటికీ చాలా మంది రేషన్ కార్డుదారులు తమ ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయలేదని.. వారు త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం కోరుతోంది. దీంతో పాటు.. వరుసగా మూడు నెలల కంటే ఎక్కువ నెలలు ఆ రేషన్ కార్డు ద్వారా ఎలాంటి రేషన్ తీసుకోకపోతే.. ఆ కార్డులు కూడా రద్దయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇలా రద్దైన కార్డులు కూడా దేశ వ్యాప్తంగా చాలా ఉన్నాయి.

# భారతీయులకు బిగ్ రిలీఫ్ ఇచ్చిన ఫ్రాన్స్

# ఇండియన్స్‌కు ట్రాన్సిట్ వీసా ఎత్తివేత



**టీ మీడియా, ఏప్రిల్ 23, ఢిల్లీ బ్యూరో :** భారతీయులకు ఫ్రాన్స్ గుడ్‌న్యూస్ చెప్పింది. భారత పౌరులకు విమానాశ్రయ ట్రాన్సిట్ వీసా అవసరాన్ని ఫ్రాన్స్ ఎత్తివేసింది. ఈ ఏడాది ఆరంభంలో భారత పర్యటన సందర్భంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఇచ్చిన హామీకి అనుగుణంగా ఈ నిర్ణయం వెలువడింది. భారత్‌లోని ఫ్రాన్స్ రాయబార కార్యాలయం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. 2026 ఏప్రిల్ 10 నుంచి సాధారణ పాస్‌పోర్ట్ కలిగిన భారతీయ పౌరులు ఫ్రాన్స్ భూభాగంలోని విమానాశ్రయాల అంతర్జాతీయ జోన్ గుండా ప్రయాణించేటప్పుడు ఇకపై విమానాశ్రయ ట్రాన్సిట్ వీసా కలిగి ఉండాల్సిన అవసరం లేదు. మూడో దేశానికి వెళ్లే మార్గంలో ఫ్రాన్స్ విమానాశ్రయంలో లేఓవర్ సమయంలో అంతర్జాతీయ జోన్‌లో ఉండే ప్రయాణికులకు ఈ చర్య వర్తిస్తుంది." అని ఇండియాలోని ఫ్రాన్స్ ఎంబసీ ప్రకటనలో పేర్కొంది. ఈ నిర్ణయంతో ఫ్రాన్స్ మీదుగా ఇతర దేశాలకు ప్రయాణించే భారతీయులకు ఊరట లభించనుంది. సమయం, ఖర్చు కూడా తగ్గుతుంది.

### ఫ్రాన్స్ నిర్ణయాన్ని స్వాగతించిన భారత్

అయితే ఫ్రాన్స్ విమానాశ్రయాల గుండా ప్రయాణించే భారత పౌరులకు వీసా రహిత రవాణా సౌకర్యాన్ని అమలులోకి తీసుకురావడాన్ని భారత్ స్వాగతించింది. ఈ ఏడాది ఆరంభంలో ముంబయిలో ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌ల మధ్య జరిగిన సమావేశంలో భారత పాస్‌పోర్ట్ హోల్డర్లకు ట్రాన్సిట్ వీసా అవసరాన్ని తొలగించే విషయం చర్చకు వచ్చినట్లు తెలిపింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ఇప్పుడు ఈ ఒప్పందాన్ని అమల్లోకి తెచ్చిందని పేర్కొంది. విమాన మార్గంలో ఫ్రాన్స్ ప్రధాన భూభాగం గుండా ప్రయాణించే భారత పౌరులకు ఇకపై ట్రాన్సిట్ వీసా అవసరం ఉండదని స్పష్టం చేసింది. ఈ మేరకు వీక్లీ ప్రెస్ బ్రీఫింగ్‌లో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వ్యాఖ్యానించారు.

### ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరుస్తుంది

ట్రాన్సిట్ వీసా విషయంలో ఫ్రాన్స్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, ఫ్రాన్స్‌ల మధ్య ఉన్న శాశ్వత భాగస్వామ్యాన్ని ప్రతిబింబిస్తుందని రణ్‌ధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ఈ నిర్ణయం ప్రజల సులభతర రాకపోకలకు మరింత సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ప్రారంభంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన చర్చలకు అనుగుణంగానే ఈ నిర్ణయం వెలువడిందని పేర్కొన్నారు. కొత్త నిబంధన ప్రకారం, సాధారణ పాస్‌పోర్ట్ ఉన్న భారతీయ పౌరులు ఫ్రాన్స్‌లోని విమానాశ్రయాల్లో వేచి ఉండి, అక్కడి నుంచి మూడో దేశానికి వెళ్లేందుకు ట్రాన్సిట్ వీసా అవసరం లేదు. అయితే ప్రయాణికులు విమానాశ్రయంలోని అంతర్జాతీయ జోన్ దాటి బయటకు వెళ్లకూడదు. కేవలం లే ఓవర్ సమయంలో ఎయిర్‌పోర్ట్‌లో ఉండే వారికి మాత్రమే ఈ సౌలభ్యం వర్తిస్తుంది. కాగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ భారత పర్యటన సందర్భంగా ఇండియన్స్‌కు ప్రయాణ నిబంధనలు సులభతరం చేస్తామని ప్రకటించారు. ఆ దిశగా తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల కాలంలో భారత్, ఫ్రాన్స్ మధ్య సంబంధాలు మరింత మెరుగుపడ్డాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మేక్రాన్ ఈ ఏడాది ప్రారంభంలో భారత్‌లో పర్యటించారు. ముంబయిలో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. పలు అంశాలపై ఇరు దేశాధినేతలు చర్చలు జరిపారు. ఈ క్రమంలో భారతీయ ప్రయాణికులకు ఊరట కల్పించే ట్రాన్సిట్ వీసా నిబంధనల్లో మార్పులకు మేక్రాన్ అంగీకారం తెలిపారు. అలాగే, దిల్లీలో జరిగిన ఏఐ శిఖరాగ్ర సమావేశంలోనూ భారత్‌పై మేక్రాన్ ప్రశంసల వర్షం కురిపించారు. భారత్‌లో డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధల పురోగతిని ప్రశంసించారు. 140 కోట్ల ప్రజలకు భారత్ డిజిటల్ ఐడెంటిటీని తీసుకువచ్చిందని తెలిపారు. పదేళ్ల క్రితం ముంబయిలోని ఒక చిల్లర దుకాణదారుడు బ్యాంకు ఖాతా తెరవలేకపోయాడని, ఇప్పుడు అదే వ్యక్తి, తన ఫోన్‌లో డిజిటల్ చెల్లింపులను చేస్తున్నాడని అన్నారు.

# అనకాపల్లి మరో రంగారెడ్డి కానుంది..

- సీఎం చంద్రబాబు



**టీ మీడియా ,ఏప్రిల్ 23,అనకాపల్లి:** జిల్లా రాంబిల్లిలో 6.5 గిగావాట్ల రెన్యూ సోలార్ ఇన్‌గాట్-వేఫర్ ప్లాంట్‌కు ఏపీ సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా భారీ పెట్టుబడులతో అభివృద్ధిని ఆకర్షిస్తోందన్నారు. పెట్టుబడుల్లో ఈ జిల్లా భారత్‌లోనే అగ్రస్థానానికి చేరుతుందని.. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగిందన్నారు. రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ సంస్థ 6.5 గిగావాట్ల ఇన్ గాట్ సోలార్ వేఫర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రంగారెడ్డి వెనుకబడిన ప్రాంతం. కానీ ఇప్పుడు ఆ జిల్లానే సంపద కలిగిన ప్రాంతం మారిందన్నారు. విశాఖ సమీపంలోని అనకాపల్లి మరో రంగారెడ్డి జిల్లాగా తయారవుతుందని ఆయన చెప్పుకొచ్చారుఅయితే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పీఎం కుసుమ్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రతీ ఇంటిపైనా విద్యుత్ ఉత్పత్తి కోసం పీఎం సూర్యఘర్ కింద సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. 40 లక్షల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. అటు రైతులు కూడా పీఎం కుసుమ్ కింద సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కడ ఉత్పత్తి చేసిన విద్యుత్ అక్కడే వాడుకునే పరిస్థితి ఉంటే ట్రాన్స్ మిషన్ నష్టాలు కూడా ఉండబోవన్నారు. గత పాలకులు వేసిన ట్రూ అప్ ఛార్జీలను ట్రూ డౌన్ చేశామని.. రూ.4,600 కోట్ల మేర భారాన్ని కూడా ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే భరిస్తోందన్నారు. రూ.15,795 కోట్లు ఛార్జీల భారం పెంచకుండా ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. గడచిన 22 నెలల్లో 802 ఎంయూలు చేసుకుని వాటిపై నిరంతరం సంప్రదింపులు చేస్తున్నామని ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అనుమతులు ఇస్తున్నామన్నారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ద్వారా సుపరిపాలన అందిస్తున్నామన్నారు. రూ.5,400 కోట్ల పెట్టుబడులతో యశ్వంత్ సిన్హా కుమారుడు ఈ రెన్యూ ఎనర్జీ ద్వారా ప్లాంట్ పెడితే తనను విశ్వసించిన యువతకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. గతంలో మాదిరి ఇప్పుడు ఉద్యోగ, ఉపాధి కోసం ఎవరూ బయటకు వెళ్లాల్సిన అవసరమే లేదని. 2024లో వేసిన ఒక్క ఓటుతో ప్రజల్లో అభద్రత, ఆందోళనను తొలగించామన్నారు. ప్రకృతి వనరుల్ని దోచుకున్న పాలకులకు-వాటిని కాపాడే పాలకులకు ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించాలన్నారు. ఈ నెల 28 తేదీన 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయబోతున్నామన్నారు. జూలైలో భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రాబోతోందన్నారు. రూ.5వేల కోట్ల పెట్టుబడులతో లారస్ ల్యాబ్ ముందుకొస్తుందన్నారు. ప్రధాని మోదీ సహకారంతో విశాఖ ఉక్కును కాపాడుకున్నామని.. రైల్వే జోన్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నామన్నారు. విశాఖ రాజమహేంద్రవరం మధ్య నాలుగు రైల్వేలైన్లు కార్గో కోసం స్పీడ్ రైల్ కారిడార్ వస్తోందని.. రాజధాని అమరావతి నిర్మాణంతో రాష్ట్ర దశాదిశ మారుతుందన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామన్నారు. విశాఖ సహా 9 జిల్లాలు, అమరావతి కేంద్రంగా పశ్చిమగోదావరి నుంచి ప్రకాశం వరకూ, తిరుపతి కేంద్రంగా రాయలసీమ అంతటా వివిధ రీజియన్లుగా అభివృద్ధి చేస్తామని సీఎం తెలిపారు.

# పేదోడి మట్టి కుండలకు గిరాకి

- మట్టి పాత్ర నీరు ఆరోగ్యానికి మేలంటున్న వైద్యులు



**టీ మీడియా, 23,ఏప్రిల్ పెబ్బేరు :**
పెబ్బేరు మానవుడు పుట్టినప్పుడు కుండ కావాలి మరణించినప్పుడు కుండ కావాలి కాలం ఎటు పోతుందో చూడండి వేసవికాలంలో ఎండలు భగభగ మండుతున్నాయి దాహార్తిని తీర్చుకోవడానికి ప్రజలు చల్లని పానీయాలు ఫ్రిజ్జుల్లో నీళ్ల తాగేందుకు ఆసక్తి చూపుతుంటారు. ఆ పూటకు తాత్కాలిక పశమనం మాత్రమే కలిగిస్తుంటాయి దీంతో పేదోడి ఫ్రిడ్జ్ మట్టి కుండలో నీళ్ల త్రాగడం వల్ల దాహర్తి తీరడంతో పాటు ఆరోగ్యానికి మేలు కలుగుతుందని పలువురు అంటుంటారు బంక మట్టి సహజంగా మినరల్స్ కలిగి ఉండటంతో మట్టితో చేసిన కుండలో నీటిని నిలువ ఉంచడం ద్వారా పోషకాలను నీరు స్వీకరిస్తుంది దీంతో అదనపు ఖర్చు లేకుండా శరీరానికి కావలసిన మినరల్స్ పుష్కలంగా లభించడంతో గతంలో మన పూర్వీకులు ఆరోగ్యంగా ఉండటానికి కుండలే కారణం కుండలను కొనుగోలు చేసి అందులోనే నీటిని నిలువచేసి తాగేవారు కొండలలో అన్నం పప్పు రాగి అంబలి లాంటి వంటకాలు చేసేవారు మట్టి కుండలలో వంట చేస్తే ఎంతో రుచికరంగా ఉంటుందని పెద్దలు అంటుంటారు మనిషి పుట్టినప్పుడు మాగి ముంత కొరకు కుండా కావాలి చనిపోయినప్పుడు తల గోరి కొట్టడానికి కుండ కావాలి ప్రతి ఇంట్లో కుండలని మరిచిపోయారు ప్లాస్టిక్ వ్యర్థాలను ఇంటికి కొని తెచ్చుకుని ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారు కుమ్మరి కుండలను మరిచిపోయారు పూర్వకాలంలో పల్లెల్లో కుమ్మరి కులస్తులకు గిరాకీ బాగా ఉంటుండే ఇప్పుడు పట్టణాలలో డాక్టర్లకు బాగా గిరాకీ ఉంటుంది అంటే కాలం ఎటు పోయింది చూడండి ప్రజలు ఆరోగ్యం కొరకు కుండల్లో వంటకాలు చేయండి కుండల్లో నీరు తాగండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి సహజంగా చల్లబడే కుండల నీళ్ల మట్టి కుండలో ఉండే చిన్న రంధ్రాల వల్ల గాలి ప్రసరించి నీరు సహజంగా చెల్లబడుతుంది ఫ్రిడ్జ్ లో ఉండే నీరు లాగా ఎక్కువ చల్లగా ఉండదు కుండల నీరు గొంతుకు ఇబ్బంది కలగకుండా శరీరాన్ని సహజంగా చల్లబరుస్తుంది వేసవిలో శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేయడంలో ఇది సహాయపడుతుందని చెప్తుంటారు. యాసిడిటి సమస్యలకు మట్టి కుండ నీరు తాగుతే ఉపశమనం మట్టికి సహజంగా ఆల్కలైన్ స్వభావం ఉంటుంది కుండలో విలువ చేసిన నీరు కూడా కొంత ఆల్కలైన్ లక్షణాన్ని పొందుతుంది ఈ నీరు తాగడం వల్ల శరీరంలోని యాసిడిటీ తగ్గి జిందగీ మెరుగుపడుతుంది కడుపులో మంట అజీర్తి వంటి సమస్యలతో బాధపడే వారికి కుండలో నీరు ఉపయోగపడుతుంది. కుండలో నీళ్ల మెటాబాలిజం మెరుగుదల ప్లాస్టిక్ వాటిలలో నీటిని ఎక్కువసేపు నిలువ ఉంచితే అందులోని రసాయనాలు నీటిలో కలిపి అవకాశం ఉంటుంది కానీ మట్టికుండలు నిల్వచేసిన నీరు సహజంగా శుద్ధంగా ఉంటుంది ఇది శరీరంలోని మెటబాలిజాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు అంతేకాదు మట్టిలో ఉండే కొన్ని సహజ ఖనిజాలు నీటి నాణ్యతకు మెరుగుపరుస్తాయి తరచూ జలుబు దగ్గు లేదా గొంతు ఇన్ఫెక్షన్తో బాధపడేవారు ఫ్రిడ్జ్ లకు బదులుగా కుండనీటిని తాగడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు ఫ్రిడ్జ్ నీళ్ల గొంతుకు ఇబ్బంది కలిగిస్తుంది ఫ్రిడ్జ్ నీటి వల్ల బరువు పెరుగుతారు వూబకాయం వస్తుంది అనారోగ్యం వస్తుంది అదే మట్టికుండ నీళ్ల శరీరానికి సౌమ్యంగా ఉంటాయి అందుకే గాయకులు అస్తమ ఉన్నవారు కూడా ఈ నీటిని తాగడం వల్ల ప్రయోజనం పొందవచ్చు మట్టి కుండలో నిలువచేసిన నీరు సహజంగా చల్లగా ఉండడంతో పాటు ఆరోగ్యానికి కూడా అనేక విధాలుగా ఉపయోగపడుతుంది పురాతన కాలం నుంచి వస్తున్న కుండల్లో ఉండే పద్ధతిని మళ్లీ అలవాటు చేసుకోవడం మంచిదని కొందరు నిపుణులు సూచిస్తున్నారు ప్రజలు మారండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి ఫ్రిడ్జ్ నీటికి దూరంగా ఉండాలనీ ఈ వేసవిలో మజ్జిగ నిమ్మ రసం పండ్ల రసాలు వాడాలని మధ్యాహ్నం సమయంలో ఒంటి గంట నుండి మూడు గంటల వరకు బహిరంగ ప్రదేశంలో తిరగకూడని నిపుణుల సలహా.

## హైదరాబాద్‌లో ఉరుములతో కూడిన వర్షం

- మండుటెండ నుంచి ఒక్కసారిగా ఉపశమనం

**టీ మీడియా ,ఏప్రిల్ 23, హైదరాబాద్ బ్యూరో :**



ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు హైదరాబాద్‌లో ఎండ దంచికొట్టింది. మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఆకాశం మేఘావృతమై నగరంలోని అనేక ప్రాంతాల్లో తేలికపాటి వర్షం పడింది. కూకట్‌పల్లి, హైదర్ నగర్, జేఎన్టీయూ, మూసాపేట్, కేపీహెచ్‌బీ, ఆల్విన్ కాలనీ జీడిమెట్ల, సుచిత్ర, కొంపల్లి, బహదూర్పల్లి, గండి మైసమ్మ, కాప్రా, ఏఎస్ రావు నగర్, ఈసీఐఎల్ ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. అయితే అప్పటివరకు ఆకాశంలో భగభగమన్న సూర్యుడు మాయమై ఒక్కసారిగా నగరమంతటా మేఘాలు కమ్ముకున్నాయి. భారీ వర్షం కురుస్తుందనుకున్న చాలాచోట్ల చిరుజల్లులకే పరిమితమైంది. కాప్రా, ఈసీఐఎల్ పరిధిలో మాత్రం మోస్తరు వాన పడింది.

**30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో**
తెలంగాణ రాష్ట్రంలో ఇవాళ, రేపు ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ద్రోణి, క్యూములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షం కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు మెరపులు ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది.

**గరిష్ట ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం**
నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రాష్ట్రంలో రానున్న మూడు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.

**గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అన్ని జిల్లాల్లోనూ 41 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా నిర్మల్ జిల్లాలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత, ములుగు, ఆదిలాబాద్, జగిత్యాలలో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటాయి.

## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**టీ మీడియా ,ఏప్రిల్ 23 పెబ్బేరు :**



పెబ్బేరు పట్టణంలోనీ ప్రాథమిక పాఠశాల చెంచువాడలో గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెబ్బేరు మండల ఎంఈఓ ఎస్ జయ రాములు మాట్లాడుతూ మాట్లాడుతూ చెంచువాడ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని వినూతన పద్ధతిలో కార్యక్రమాలు నిర్వహించడంలో చెంచువాడ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ముందుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ జెడ్ పి హెచ్ ఎస్ పెబ్బేరు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జి నరసింహ గౌడ్ 7వ వార్డ్ కౌన్సిలర్ శివ సాయి 4వ వార్డ్ కౌన్సిలర్ దాసరి జమ్ములమ్మ ప్రధానోపాధ్యాయులు డి చిన్న రాములు ఉపాధ్యాయురాలు స్వాతి మాధురి రాధ శిరీష అంగన్వాడీ టీచర్ రాధమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ సమ్మెకు అఖిలపక్ష ఐక్యవేదిక మద్దతు

**టి మీడియా, ఏప్రిల్ 23, వనపర్తి బ్యూరో :**



రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆర్టీసీ సమ్మెకు అఖిలపక్ష ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల న్యాయమైన కోరికలు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని 30% తగ్గకుండా 2021 వేతన సవరణ అమలు చేయాలని, ప్రైవేట్ ఎలక్ట్రికల్ బస్సులను రద్దుచేసి, ఇతర జోన్లకు బదిలీ చేసే ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని, వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలనే పలు డిమాండ్లను నెరవేర్చి వారికి న్యాయం చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తూ ఎక్కడికక్కడ ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు ఆర్టీసీ ఉద్యోగులకు అండగా నిలబడాలని పిలుపు నిచ్చారు . ఎండాకాలం కావడంతో ఇతర జిల్లాలకు వెళ్లిన నాయకులు ఎక్కడికక్కడే ఉద్యోగులకు సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్,మై బూస్ బీఎస్పీ జిల్లా నాయకులు, కొత్త గొల్ల శంకర్ టిడిపి జిల్లా నాయకులు, డిఎస్పి జిల్లా నాయకులు, రాజ్ కుమార్ లోక్సత్త జిల్లా నాయకులు, రామస్వామి బీసీ నాయకులు, రవి నాయుడు బిజెపి నాయకులు. బొడ్డుపల్లి సతీష్ బి ఆర్ ఎస్ నాయకులు, వెంకటేశ్వర్లు సామాజిక నాయకులు పాల్గొన్నారు.



## భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న చైర్మన్

**టీ మీడియా, ఏప్రిల్ 23 ,పెబ్బేరు :**
పెబ్బేరు పట్టణంలోభగీరథ మహర్షి జయంతి వేడుకలు ఉప్పరి సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నేటి తరానికి భగీరథ మహర్షి పట్టుదల క్రమశిక్షణ మార్గదర్శకమని భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు చైర్మన్ మాట్లాడుతూ అసాధ్యమైన దానిని సుసాధ్యం చేసిన మహనీయుడు భగీరథుడని కొనియాడారు గంగను దివి నుండి భువికి తెచ్చేందుకు ఆయన చేసిన కృషి భగీరథ ప్రయత్నం గా చరిత్రలో నిలిచిపోయిందని గుర్తు చేశారు ప్రతి ఒక్కరూ తమ లక్ష్య సాధనలో భగీరథుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఉప్పరి కులస్తుల సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమానికి తమ ప్రభుత్వం మున్సిపాలిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని శ్రీనివాస్ గౌడ్ భరోసా ఇచ్చారు కార్యక్రమంలో కౌన్సిలర్ శివ సాయి నాయకులు వెంకటేష్ సాగర్ యుగేందర్ రెడ్డి ఉప్పరి సంఘం టోన్ అధ్యక్షులు గుంటి రాములు సాగర్ మండల అధ్యక్షులు గుంటి శ్రీనివాసులు సాగర్ సంఘం సభ్యులు రాజు సాగర్ ఆనంద్ సాగర్ వెంకటేష్ సాగర్ రాములు సాగర్ రామకృష్ణ సాగర్ సుభాష్ సాగర్ నరసింహ సాగర్ పట్టణ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తల దించుకొని చదివితే తల ఎత్తుకునేలాగా చేస్తుంది పుస్తకం

**టీ మీడియా, ఏప్రిల్ 23, వనపర్తి బ్యూరో :**



ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా గురువారం శ్రీరంగాపూర్ మండల కేంద్రం లైబ్రరీలో ఘనంగా నిర్వహించారు. లైబ్రరీ నిర్వాకులు కన్నయ్య స్వామి, పుస్తక పాఠకులు కూర్మన్న, కురుమూర్తి, కవి రాఘవా చారి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడారు. తల దించుకొని చదివితే సొసైటీలోతల ఎత్తుకునేలాగా చేస్తుంది పుస్తకం అన్నారు. పుస్తకాలు చదవడం ప్రతి ఒకరు అలవాటు చెసుకోవాలనారు. విద్యార్థులు వేసవి సెలవులలో గ్రంథాలయంలో పుస్తకాలు చదవడం అలవాటు చెసుకోవాలి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం,రాధాకృష్ణన్, గాంధీజీ లాంటి గొప్ప నాయకులు పుస్తకాలు చదవడం వల్లనే గొప్ప నాయకులు అయ్యారు అన్నారు. ఈ ప్రోగ్రాంలో శ్రీరంగాపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ పర్వతాలు, కూర్మన్న, కురుమూర్తి, శ్రీను, హరికృష్ణ, విష్ణు తాధికారులు పాల్గొన్నారు.

## భగీరథ మహర్షి ఆదర్శప్రాయుడు

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 23, వనపర్తి బ్యూరో :**



అపర భగీరథుడు మహర్షి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , పార్లమెంటు సభ్యులు మల్లు రవి , కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి వనపర్తి పట్టణంలోని భగీరథ చౌరస్తా, జిల్లా కలెక్టరేట్లో భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి తరానికి భగీరథ మహర్షి పట్టుదలకు క్రమశిక్షణ మారదర్శకమని, భగీరథుడు గంగను భువికి తీసుకు వచ్చిన మహాముని అని వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు మెలగాలి. సగరుల సమస్యలను పరిష్కరించడానికి, వారి సంక్షేమానికి త్వరలోనే సీఎంతో అనుమతి తీసుకుని ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయిస్తానని, సగరుల్లా సమస్యలు తీర్చడానికి సహకరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్దన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధు గౌడ్ , కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ పనితీరును పరిశీలన

- ప్రభుత్వ పరంగా సహకారం
- డీడబ్లుఓ వేల్పుల విజేత

**టీ మీడియా, ఏప్రిల్ 23, ఖమ్మం**





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్స్ పని తీరును పరిశీలించుటలో భాగంగా ఖమ్మం జిల్లా శాఖ సెంటర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించుచున్నట్టి ప్రణామ్- మల్టీస్ సర్వీస్ డే కేర్ సెంటర్‌ను డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ సందర్శించారు. గురువారం ఖమ్మం నగరంలోని రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో నిర్వహిస్తున్న సీనియర్ సిటిజన్స్ డేకేర్ సెంటర్ను డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ వేల్పుల విజేత సందర్శించారు. డే కేర్ సెంటర్ లో సీనియర్ సిటిజన్స్ కోసం లైబ్రరీ, క్యారమ్స్ ఛెస్, అదే విధంగా ఆరోగ్యం కొరకు జిమ్ సౌకర్యాలు, హెల్త్ పరంగా డాక్టర్స్ ద్వారా బిపి, షుగర్ ఉచితంగా టెస్టులు మరియు మందుల పంపిణీ సీనియర్ సిటిజన్స్ కు సౌకర్యాలు పొందుతున్నారని సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. వెలిగేటి చంద్ర మోహన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేల్పుల విజేత సీనియర్ సిటిజన్స ను ఉద్దేశించి ప్రసంగిస్తూ వారికి కల్పిస్తున్న సౌకర్యాలు బాగున్నాయ అని అడిగి తెలుసు కున్నారు. వారికి వారి పిల్లల నుండి ఏమైన వేధింపులు గానీ, ఆస్థుల సమస్యలు గానీ, ఇంకా ఏమైనా వుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ముసలితనంలో కొడుకులు సరిగా చూడక పోతే ప్రభుత్వ పరంగా న్యాయం చేయడానికి ఎల్లవేళల అందుబాటులో వుంటానని తెలిపారు. అదే విధంగా సీనియర్ సిటిజన్స్ డేకేర్‌లో కల్పించిన సౌకర్యాలు బాగున్నాయని ఈ సందర్భంగా సంస్థ పనితీరు పై సంతోషం వెలిబుచ్చారు. సంస్థ నిర్వాహకులతో భవిష్యత్తు అవసరాలకు ఇంకా ప్రభుత్వ పరమైన సహకారం కోరితే వాటిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరితంగా సహకారం అందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సెక్రటరీ సూర్య ప్రకాశ్, కోశాధికారి ఏ గోవర్ధనరావు, డే కేర్ సెంటర్ మెడికల్ ఆఫీసర్, కే.సత్యనారాయణ రెడ్డి, జి.నాగేశ్వర రావు, నరసయ్య, మూలగుండ్ల శ్రీహరి,పి సుధాకర్, రాఘవయ్య, షకీల్ అహ్మద్, ఉప్పలయ్య, ఖాజా బీ తదితరులు పాల్గొన్నారు.

## తల దించుకొని చదివితే తల ఎత్తుకునేలాగా చేస్తుంది పుస్తకం

**టీ మీడియా, ఏప్రిల్ 23, వనపర్తి బ్యూరో :**



ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా గురువారం శ్రీరంగాపూర్ మండల కేంద్రం లైబ్రరీలో ఘనంగా నిర్వహించారు. లైబ్రరీ నిర్వాకులు కన్నయ్య స్వామి, పుస్తక పాఠకులు కూర్మన్న, కురుమూర్తి, కవి రాఘవా చారి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడారు. తల దించుకొని చదివితే సొసైటీలోతల ఎత్తుకునేలాగా చేస్తుంది పుస్తకం అన్నారు. పుస్తకాలు చదవడం ప్రతి ఒకరు అలవాటు చెసుకోవాలనారు. విద్యార్థులు వేసవి సెలవులలో గ్రంథాలయంలో పుస్తకాలు చదవడం అలవాటు చెసుకోవాలి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం,రాధాకృష్ణన్, గాంధీజీ లాంటి గొప్ప నాయకులు పుస్తకాలు చదవడం వల్లనే గొప్ప నాయకులు అయ్యారు అన్నారు. ఈ ప్రోగ్రాంలో శ్రీరంగాపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ పర్వతాలు, కూర్మన్న, కురుమూర్తి, శ్రీను, హరికృష్ణ, విష్ణు తాధికారులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్ ప్రారంభించిన ఎస్ ఐ మున్సిపల్ చైర్మన్

**టీ మీడియా , ఏప్రిల్ 23, పెబ్బేరు :**



మూన్ వాక్ డాన్స్ స్టూడియో సమ్మర్ క్యాంప్ వనపర్తి జిల్లా పెబ్బేర్‌లో ఘనంగా ప్రారంభమైంది నవీన్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమ్మర్ క్యాంప్‌ను మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్ ప్రారంభించారు. పిల్లల్లో ఉత్సాహం ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన వినోదాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న పెబ్బేర్ సీనియర్ డ్యాన్స్ మాస్టర్ నవీన్ మాస్టర్ గురువు తరుణ్ మాట్లాడుతూ డాన్స్ వంటి సృజనాత్మక కార్యకలాపాలు పిల్లల శారీరక మానసిక అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో పిల్లలు ఆసక్తిగా పాల్గొంటూ డాన్స్ నేర్చుకోవడానికి ముందుకు రావడం విశేషంగా నిలిచింది కార్యక్రమంలో స్థానికులు తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో హాజరై నిర్వాహకులను అభినందించారు ఈ కార్యక్రమంలో మేకల ఎల్లయ్య కటికెల వినోద్ అస్కని ఆనంద్ కళ్యాణ్ గౌడ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనలో ప్రజా ప్రతినిధులకు దక్కని గౌరవం

- ప్రోటోకాల్ ఏది అని అడిగితే పోలీసులతో బెదిరింపులా

**టి మీడియా, ఏప్రిల్ 23, వనపర్తి బ్యూరో :**
ప్రభుత్వ కార్యక్రమములో ప్రజల చేత ఎన్నుకోబడిన 22వార్డు కౌన్సిలర్ ఏర్వ.అరుణ శ్రీనివాస్ పేరు ఏదని అడిగితే పోలీసులతో గెంటివేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ అన్నారు. కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముందు స్వయంగా నేను అధికారులను ఫోన్లో నిలదీస్తే మీనా మేషాలు లెక్కించి కొద్ది సమయములో శిలా ఫలకం మారుస్తామనీ హామీ ఇచ్చి మాట తప్పడం హక్కును అడిగితే మా నాయకుణ్ణి బెదిరించడాన్ని తీవ్రంగా ఖండించారు. పంచాయతీ రాజు ఏ.ఈ ఎమ్మెల్యే ప్రోద్భలంతో నీవు చేస్తున్న అరాచకాలు చూస్తున్నాం. వెతికి వెతికి అంతు చూస్తాం తస్మాత్ జాగ్రత్త అనుభవం లేక ఎమ్మెల్యే అండతో రెచ్చిపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. ప్రోటోకాల్ పాటించని అధికారుల మీద చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తాం న్యాయం జరగకపోతే న్యాయ స్థానాలను ఆశ్రయిస్తాం ప్రజాస్వామ్యాని కాపాడుకుంటాం అన్నారు. ఎమ్మెల్యే అండ చూసుకొని రెచ్చిపోయిన సో కాల్డ్ నాయకుల అంతు చూస్తాం. తస్మాత్ జాగ్రత్త అని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ హెచ్చరించారు.



## పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి

**టీ మీడియా, ఏప్రిల్ 23, వనపర్తి బ్యూరో :**
కె.సి.ఆర్ హయాములో మహాత్ముల జయంతిలు ప్రత్యేకంగా నిర్వహించబడ్డాయి. అపర భగీరథుడు మహర్షి భగీరథుని జయంతి సందర్భంగా గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదలకు మారు పేరు భగీరథుడని కఠోర సాధనతో గంగను నేల మీదకు తెచ్చిన మహానుభావుడు భగీరథుడు అని కొనియాడారు. ప్రజల దాహార్తి తీర్చే మంచినీటి పథకానికి కె.సి.ఆర్ మిషన్ భగీరథ అని నామకరణం చేసి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. మహనీయుల జయంతి కార్యక్రమాలకు కె.సి.ఆర్ హయాంలో ప్రత్యేక నిధులు కేటాయించి ఉత్సవాలు,ఘనంగా నిర్వహించారని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, కౌన్సిలర్. మురళీ సాగర్,విష్ణు సాగర్,మర్రికుంట. శ్రీనివాస్,చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.

## తాత్కాలిక డ్రైవర్ కండక్టర్ దరఖాస్తుల ఆహ్వానం

**టీ మీడియా,ఏప్రిల్ 23 , పెబ్బేరు :**



పెబ్బేరు వనపర్తి టీ ఎస్ ఆర్ టి సి డిపో లో తాత్కాలిక డ్రైవర్ కండక్టర్ దరఖాస్తులఆహ్వానం మహబూబ్ నగర్ ఆర్ టి సి ఆర్ ఎం ఆదేశాల మేరకు డ్రైవర్ కండక్టర్ లనునియమించు కావాలని ప్రజల అవసరాలను దృష్టి లో ఉంచుకొని ఈ ఉత్తర్వులు జారీ చేశారు డ్రైవర్ కు రోజుకు 1000 రూలు కండక్టర్ కు 800రూ లు గా ప్రకటించారు అభ్యర్థులు ఆధార్ డ్రైవింగ్ లైసెన్సు ఫోటో పదవ తరగతి మెమో తో సంబంధిత డిపో లో కలవాలి.

# డీలర్ల వద్ద ఒకటిన్నర టన్నుల కల్తీ టీపొడి

- 10 మందిని పట్టుకున్న హెచ్-ఫాస్ట్ టీమ్

**టీ మీడియా ,ఏప్రిల్ 23, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్? కమిషనరేట్? పరిధిలో కల్తీ టీ పొడి తయారు చేస్తున్న 15 కేంద్రాలపై నగర ఆహార కల్తీ నిఘా విభాగం, టాస్క్?ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. కల్తీ టీ పౌడర్? విక్రయిస్తున్న 10 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 3000 కిలోల కల్తీ టీ పౌడర్?ను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను నగర ఆహార కల్తీ నిఘా విభాగం, టాస్క్?ఫోర్స్ డీసీపీ వైభవ్? గైక్వాడ్ వెల్లడించారు.నిందితులు కాలం చెల్లిన టీ పౌడర్, సింథటిక్ కలర్స్, బెల్లం కలిపి టీ పౌడర్?ను తయారు చేస్తున్నట్లుగా వైభవ్? గైక్వాడ్ వెల్లడించారు. 'హైదరాబాదీ టీ' పేరుతో టీ పౌడర్ అమ్మకాలు జరుపుతున్నారని వివరించారు. అసోం కేరళ నుండి కల్తీ టీ పౌడర్ దిగుమతి చేసుకుని విక్రయిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్?లోని ప్రముఖ టీ పాయింట్స్?లో దీనిని వాడుతున్నారని తెలిపారు. సింథటిక్ కలర్ బెల్లంతో అరోమా వచ్చేలా కల్తీ జరుపుతున్నారని వివరించారు. తరచుగా ఈ టీ తాగినట్లయితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్? నగరంలో ఉన్న పలు హోటల్స్?కు ఈ టీ పౌడర్ విక్రయాలు జరుపుతున్నారని చెప్పారు. ఎలాంటి ట్రేడ్ లైసెన్స్ లేకుండా బ్రాండ్?తో అమ్ముతున్నారని వివరించారు.

**టీ పొడి స్వచ్ఛమైనదా? నకిలీదా ఇలా గుర్తించండి**

టిషు్య పేపర్?ను ఉపయోగించి కూడా కల్తీ టీ పొడిని గుర్తించొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం



మొదట ఒక టిషు్య కాగితంపై రెండు స్పూన్ల టీ పొడిని వేయాలి. అనంతరం టీ పొడిపై కొన్ని చుక్కల నీటిని పోసి టిషు్య పేపర్?ను ఎండలో ఉంచాల్సి ఉంటుంది. కొంతసేపటి తర్వాత టీపొడిని తీసివేయాలి. టిషు్య పేపర్?పై మరకలు ఏర్పడినట్లయితే అది నకిలీది అని గుర్తించాలి. ఈ విధంగా టిషు్య పేపర్?ను ఉపయోగించి నకిలీ టీ పౌడర్?ను సులభంగా గుర్తించవచ్చు.

**నీటితో పరీక్ష**

మంచినీటిలో ఫేక్? టీ పౌడర్?ను గుర్తించేందుకు ముందుగా ఒక గ్లాసు నీటిలో టేబుల్?స్పూన్? టీ పౌడర్?ను? కలపండి. నకిలీ టీ పొడి అయినట్లయితే, నీళ్లు త్వరగానే రంగు మారతాయి. అలాగే టీ పొడి ముద్దముద్దగా అయిపోతుంది. అయితే, స్వచ్ఛమైన టీ పౌడర్?ను నీటిలో వేస్తే అవి త్వరగా రంగు మారవు. అలాగే పౌడర్? నీటి దిగువ భాగానికి చేరుతుంది.

**స్మెల్ చూడండి :** సాధారణంగా స్వచ్ఛమైన టీ పౌడర్? నుంచి ఒకరకమైన మంచి సువాసన వస్తుంది. అలా కాకుండా టీ పౌడర్? కాస్త దుర్వాసన వస్తున్నట్లయితే అది స్వచ్ఛమైనది కాదని భావించాలని చెబుతున్నారు నిపుణులు. అయితే టీ పొడి మరీ ఘాటుగా వాసనా వస్తున్నా దానిని ఉపయోగించకపోవడమే మంచిదని సూచిస్తున్నారు.

**వీటిని గమనించండి**

టీ పొడిని మార్కెట్?లో కొనుగోలు చేసేటప్పుడు సీల్? చేసి అమ్మే బ్రాండెడ్? పొడులను కొనుగోలు చేయడం ఉత్తమం. బయట లూజ్?గా అమ్మె టీ పౌడర్?లు ఎక్కువగా కల్తీ అయ్యే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల ధర ఎక్కువైనప్పటికీ బ్రాండెడ్, నాణ్యమైన సంస్థలవి మాత్రమే కొనుక్కోవడం ఉత్తమ మార్గమని చెబుతున్నారు నిపుణులు. ఇవి కొనుగోలు చేసేటప్పుడు కూడా చివరి తేదీ తదితర వివరాలను తప్పనిసరిగా గమనించాలి. పైన వివరించిన పద్ధతులను ఉపయోగించిన పద్ధుతులను ఉపయోగించి మీరు కొనుగోలు చేసిన టీపౌడర్? నకిలీదా, అసలుదా అని తెలుసుకోవచ్చు.

**నాణ్యత లేనిది కొంటే ఆరోగ్యానికి చేటే**

చిన్నచిన్న దుకాణాల్లో తక్కువ ధరకు లభిస్తుంది కదా అని చెప్పి నాసిరకమైన టీ పొడులు కొన్నట్లయితే ఆరోగ్యానికి చేటు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నాణ్యత ఉన్నవాటినే తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. ఒక వేళ మీరు కొన్నది నకిలీది అని గుర్తించినట్లయితే వెంటనే ఫుడ్? సేఫిటీ అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. తద్వారా ఇంకొకరు అలా మోసపోకుండా ఉండేందుకు అవకాశం ఉంటుంది. వినియోగదారుల హక్కు చట్టం ప్రకారం నకిలీ వస్తువులపై ఫిర్యాదు చేసే హక్కు మీకుంటుంది.

# 300మీటర్ల లోయలో పడిన వాహనం

- 8 మంది మృతి • సీఎం పుష్కర్ సింగ్ దామీ దిగ్ర్భాంతి

**టీ మీడియా, ఏప్రిల్ 23, తెహ్రీ :** ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ గర్వాల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది చంబా–కోటి రహదారిపై ప్రయాణిస్తున్న ఓ వాహనం నియంత్రణ కోల్పోయి సుమారు 300 మీటర్ల లోతైన లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 8 మంది మృతిచెందగా పలువురు గాయపడ్డారు. ప్రమాద సమయంలో వాహనంలో 10 మంది ఉన్నట్లు తెలుస్తోంది. వాహనంలోని వారు హరిద్వార్‌లో ఒక అంత్యక్రియల కార్యక్రమాన్ని ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. క్షతగాత్రులను స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలిలో ాణ=ఖీ



బృందం సహాయకచర్యలు చేపట్టింది. ఈ దుర్ఘటనపై స్పందించిన సీఎం పుష్కర్ సింగ్ దామీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని సీఎం ఆదేశించారు

**సీఎం పుష్కర్ సింగ్ దామీ దిగ్భ్రాంతి**

మరోవైపు చంబా వద్ద జరిగిన దుర్ఘటనపై సీఎం పుష్కర్ సింగ్ దామీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని సీఎం ఆదేశించారు. "చంబా ప్రాంతంలో నైల్–కోటి కాలనీ రహదారిపై జరిగిన వాహన ప్రమాదం అత్యంత బాధాకరం. ఈ ప్రమాదంలో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను. గాయపడిన వారికి సరైన వైద్య చికిత్స అందించాలని చూడాలని అధికారులను ఆదేశించాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను." అని సీఎం పుష్కర్? సింగ్ దామీ అన్నారు.అంతకుముందు సోమవారం జమ్మూకశ్మీర్?లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఉధమ్? జిల్లాలో ఉదయం ప్రయాణికుల బస్సు లోయలోపడి 15 మంది మృతి చెందగా, అనేక మంది గాయపడ్డారు. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, రామ్‌నగర్ గ్రామం నుంచి ఉధమ్‌పూర్‌కు వెళ్తుండగా బస్సు ప్రమాదం జరిగింది. ఉదయం 10 గంటల సమయంలో కాగోర్ట్ గ్రామం సమీపంలో ఉన్న ఒక ప్రమాదకరమైన మలుపు వద్ద కొండపై నుంచి బస్సు లోయలో పడిపోయింది. వెంటనే సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగ్రాతులను ఆస్పత్రికి తరలించగా, వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



# సైకిల్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 23, పెబ్బేరు :** వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పార్లమెంట్ సభ్యులు మల్లు రవి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి గారి తో కలిసి బ్యాంక్ ఆఫ్ ఇండియా సి ఎస్ ఆర్ నిధులతో వనపర్తిలోని ప్రభుత్వ పాఠశాలలో 500 సైకిళ్లు మంజూరు వాటిలో 184 సైకిలను జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు సైకిలను పంపిణీ చేశారు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో చదువుకుంటున్న 6000 మంది బాలికలకు త్వరలోనే సైకిల్లను వచ్చే జూన్ నెలలో ఇప్పించబోతున్నామన్నారు బాలికలకు మరుగుదొడ్లు నిర్మించామని చదువుకుంటున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని వనపర్తి నియోజకవర్గం లో విద్యావ్యవస్థకు పెద్దపీఠం వేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు

# తీయటి గొంతుతో వల-ఆపై ఉన్నదంతా దోపిడీ

- అనంతలో హనీట్రాప్ ముఠా అరెస్ట్?

**టీ మీడియా, ఏప్రిల్ 23, అనంతపురం:** 'హలో ఎవరు మాట్లాడేది' అంటూ తీయటి గొంతుతో వల వేస్తారు. మాటలు కలుపుతారు. అనంతరం ఒక్క దాన్నే ఉన్నా తోడుకు రావచ్చు కదా అంటూ వల విసురుతారు. ఆ వలలో పడి వెళ్లారా అంతే జేబులు ఖాళీ అవ్వాల్సిందే. ఫోన్?లో పరిచయం పెంచుకున్న తర్వాత ఇంటికి పిలిచి ఏకాంతంగా ఉన్న సమయంలో కుటుంబ సభ్యులమంటూ మరికొందరు ఎంటర్ అవుతారు.అంతే బాధితుడిని న్యూడ్?గా ఫొటోలు, వీడియోలు తీసి బెదిరింపులకు పాల్పడుతారు. అడిగిన డబ్బు ఇవ్వకపోతే సోషల్ మీడియాలో ఈ వీడియోలు పెట్టి పరువు తీస్తామంటూ లేదా పోలీసులను ఆశ్రయిస్తామంటూ బెదిరింపులకు దిగి బాధితుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తారు. అయితే ఈ ట్రాప్?లో వీరి ఆగడాలు శృతిమించడంతో ఓ బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది.రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన హనీట్రాప్ కేసులో ఐదుగురు అరెస్ట్ అయ్యారు. ఇందులో వైఎస్సార్సీపీ నేత కీలకంగా ఉన్నట్టు పోలీసులు గుర్తించారు.




సమాజంలో డబ్బున్న వ్యక్తులను టార్గెట్ చేసుకుని అమ్మాయిల ద్వారా ట్రాప్?లోకి లాగి లక్షలు వసూలు చేస్తున్న ముఠా గుట్టు ఇటీవల వెలుగులోకి వచ్చింది. దీనిపై సీరియస్?గా వ్యవహరించిన జిల్లా ఎస్పీ జగదీష్ డీఎస్పీ ద్వారా విచారణకు ఆదేశించారు. అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్?లో ఉదయభాస్కర్ రెడ్డి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టగా మొత్తం ముఠా చేస్తున్న పనులు వెలుగులోకి వచ్చాయి. దీనికి సంబంధించిన వివరాలను అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్?లో డీఎస్పీ శ్రీనివాసులు వివరాలు వెల్లడించారు.

**ఇద్దరు సీఐలను వీఆర్‌కు అటాచ్**

ఈ హనీట్రాప్?లో ప్రధానంగా వ్యవహరిస్తున్న రంగమ్మ నాయుడు అలియాస్ చిన్నితో పాటు బాధితులను బెదిరిస్తున్న దబ్బర రాజేష్, జయలక్ష్మి, చంద్రకళ, అనంత కుమారి అనే మహిళల్ని అరెస్ట్ చేశామని, ఇప్పటివరకు 20 మందిని బెదిరించి కోటి 20 లక్షల రూపాయల వరకు వసూళ్లు చేసినట్టు తేలిందని వెల్లడించారు. వారి వద్ద నుంచి రూ. 13 లక్షల నగదు, 2 కత్తులు, ప్రాంసరీ నోట్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ ముఠాలో మొత్తం 8 మంది ఉన్నారని వారి బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్ చేయడంతో పాటు కస్టడీకి తీసుకుని మరింత విచారణ చేస్తామని డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో పోలీసులకున్న సంబంధాలపై విచారిస్తున్నామని, ఇప్పటికే ఇద్దరు సీఐలను వీఆర్?కు అటాచ్ చేశామని వెల్లడించారు. దీనిపై మరింత విచారణ జరుగుతోందని వివరించారు. అలానే ఈ వ్యవహారంపై ఎస్పీ సీరియస్?గా ఉన్నారని డీఎస్పీ తెలిపారు.






# నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ మృతి..

- వరంగల్ నుంచి హైదరాబాద్ తరలిస్తుండగా..

**టీ మీడియా ,ఏప్రిల్ 23, హైదరాబాద్ బ్యూరో :** రెండ్రోజులకే ఆర్టీసీ కార్మికుల సమ్మె తీవ్ర రూపం దాల్చింది. డిమాండ్ల సాధన కోసం పోరుబాట పట్టిన కార్మికులు... ప్రాణాలు తీసుకొనేందుకూ వెనుకాడట్లేదు నర్సంపేట బస్ డిపోలో డ్రైవర్ శంకర్‌గౌడ్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోవడం కలకలం రేపింది. మెరుగైన చికిత్స కోసం శంకర్‌గౌడ్‌ను హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో ఆయన మరణించారు.

# ఆర్టీసీ సమ్మెపై మంత్రివర్గంలో చర్చ

## సమ్మెపై కార్మికులతో మాట్లాడాలని మంత్రులకు సీఎం ఆదేశం

**టీ మీడియా ,ఏప్రిల్ 23, హైదరాబాద్ బ్యూరో :** ఆర్టీసీ సమ్మెపై రేపు కార్మికులతో మాట్లాడాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులను ఆదేశించారు. రేపు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలోని మంత్రుల బృందం కార్మిక సంఘాలతో చర్చలు జరపనుంది. ప్రస్తుతం సచివాలయంలో జరుగుతున్న కేబినెట్ సమావేశంలో సమ్మెపై ప్రధానంగా చర్చ జరిగింది.

**సానుకూలంగానే ఉన్నాం**

నర్సంపేట, నల్గొండ ఘటనల నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు ఎలాంటి తొందర పాటు నిర్ణయాలు తీసుకోవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రాణాలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదని కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో దృష్టి పెట్టిందని సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా రేపు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రులు ఆర్టీసీ కార్మిక సంఘాలను పిలిచి మాట్లాడాలని ఆదేశించారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఒంటికి నిప్పంటించుకున్న డ్రైవర్**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె రెండోరోజు కొనసాగుతోంది. పలుచోట్ల ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ సమ్మె ఉద్రిక్తంగా మారింది. ఇవాళ రెండోచోట్ల ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న కోలా శంకర్ గౌడ్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. టీజీఎస్?ఆర్టీసీని రాష్ట్రం ప్రభుత్వంలో విలీనం చేయకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ నర్సంపేట బస్టాండ్ ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.తీవ్రంగా గాయపడిన కోలా శంకర్ గౌడ్?ను వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అనంతరం డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు. జిల్లా కలెక్టర్ సత్య శారద, సీపీ సన్‌ప్రీత్ సింగ్‌లు ఎంజీఎం ఆస్పత్రికి చేరుకున్నారు.డ్రైవర్ శంకర్‌గౌడ్ ఆరోగ్య పరిస్థితిని ఎంజీఎం వైద్యులు వివరించారు. శంకర్‌గౌడ్‌ను కాలిన గాయాలతో ఆస్పత్రికి తీసుకువచ్చారని, శంకర్‌గౌడ్‌కు 60 నుంచి 80శాతం కాలిన గాయాలయ్యాయని తెలిపారు. ప్రస్తుతం శంకర్‌గౌడ్‌ను వెంటిలేటర్‌పై ఉంచామన్న వైద్యులు శంకర్‌గౌడ్ ఆరోగ్యం నిలకడగానే ఉందని ఎంజీఎం వైద్యులు తెలిపారు.

మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు.

**నల్గొండలో మరో ఘటన**

మరోవైపు నల్గొండలో కూడా ఆర్టీసీ కార్మికుల సమ్మెలో ఉద్రిక్తంగా మారింది. మిర్యాలగూడ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న వెంకన్న నల్గొండ డిపో వద్ద ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, తోటి ఆర్టీసీ కార్మికులు ఆయన్ను రక్షించారు. దీంతో పెద్ద






ప్రమాదం తప్పింది.

**కార్యాచరణ ప్రకటించిన జేఏసీ**

హైదరాబాద్‌లోని ఈయూ ఆఫీసులో జేఏసీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసింది. జేఏసీ ఛైర్మన్ వెంకన్న, వైస్ ఛైర్మన్ థామస్‌రెడ్డి కార్యాచరణ ప్రకటించారు. రేపు అన్ని డిపోల ముందు ఆర్టీసీ కార్మికుల మౌన ప్రదర్శనలు చేపట్టనున్నారు. శనివారం అన్ని డిపోల్లో ఆర్టీసీ కార్మికుల వంటావార్పు కార్యక్రమం, ఈ నెల 26న జిల్లాలలో ఆర్టీసీ సంఘాల కార్మిక కవాతు, ఈ నెల 27న ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇవ్వనున్నారు. ఈ నెల 27న అన్ని డిపోల్లో బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు నిరసన తెలపనున్నారు. ఈ నెల 29న డిపోల ముందు ఆర్టీసీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శనలు చేపట్టనున్నారు.

# భారత్‌పై భానుడి విశ్వరూపం..

## -రాబోయే ఐదు రోజుల్లో మాడు పగిలే ఎండలు

**టీ మీడియా, ఏప్రిల్ 23, ఢిల్లీ బ్యూరో :** దేశవ్యాప్తంగా ఎండల ప్రభావం జన జీవనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంది.. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత వేడి దేశంగా భారత్ మారింది. ఏప్రిల్ నెలలోనే ఎండల తీవ్రత మండిపోతోంది. భారత వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, దేశంలోని అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే 4 నుంచి 8 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇది ఈ సీజన్‌లో రికార్డు స్థాయి వేడిని సూచిస్తోంది.భారత వాతావరణ శాఖ ప్రకారం రాబోయే 4–5 రోజులు ఏప్రిల్ 27–28 వరకు ఉత్తర, మధ్య, తూర్పు భారత్‌లో హీట్ వేవ్ పరిస్థితులు కొనసాగనున్నాయి.ఢిల్లీ, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్, మహారాష్ట్ర (విదర్భ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో గరిష్ట ఉష్ణోగ్రతలు 42–45ిీజ వరకు చేరవచ్చు.ఢిల్లీలో ఇప్పటికే వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.భారత వాతావరణ శాఖ ప్రకారం రాబోయే 4–5 రోజులు ఏప్రిల్ 27–28 వరకు ఉత్తర, మధ్య, తూర్పు భారత్‌లో హీట్ వేవ్ పరిస్థితులు కొనసాగనున్నాయి.ఢిల్లీ, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్, మహారాష్ట్ర (విదర్భ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో గరిష్ట ఉష్ణోగ్రతలు 42–45ిీజ వరకు చేరవచ్చు.ఢిల్లీలో ఇప్పటికే వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత : ఇక తెలంగాణలో మార్చి నుంచే సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్టు వాతావరణ శాఖ పేర్కొంది. ఏప్రిల్–జూన్ మధ్య హీట్ వేవ్ రోజులు సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఓవైపు అకాల వర్షాలు, ఉరుములు మెరుపులు పిడుగు పాటు పరిస్థితులతో ప్రజలు ఇబ్బందులుపడుతున్నారని స్పష్టం చేసింది. అటు ఆంధ్రప్రదేశ్ ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం,




విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పలు మండలాల్లో తీవ్ర హీట్ వేవ్ అలర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40–43 డిగ్రీల పైన ఉండే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో 95 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, మరో 100కి పైగా మండలాల్లో వడగాలులు వీచే సూచనలు ఉన్నాయని తెలిపింది.

తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత : ఇక తెలంగాణలో మార్చి నుంచే సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్టు వాతావరణ శాఖ పేర్కొంది. ఏప్రిల్–జూన్ మధ్య హీట్ వేవ్ రోజులు సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఓవైపు అకాల వర్షాలు, ఉరుములు మెరుపులు పిడుగు పాటు పరిస్థితులతో ప్రజలు ఇబ్బందులుపడుతున్నారని స్పష్టం చేసింది. అటు ఆంధ్రప్రదేశ్ ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పలు మండలాల్లో తీవ్ర హీట్ వేవ్ అలర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40–43 డిగ్రీల పైన ఉండే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో 95 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, మరో 100కి పైగా మండలాల్లో వడగాలులు వీచే సూచనలు ఉన్నాయని తెలిపింది.

ప్రపంచ స్థాయిలో భారత్ రికార్డు: ప్రపంచంలో అత్యంత వేడి నగరాల జాబితాలో బీహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్ నగరాలు టాప్‌లో నిలిచాయని వాతావరణ శాఖ తెలిపింది. బిహార్లోని భాగల్పూర్, ఒడిశాలోని తాల్చేర్ , పశ్చిమ బెంగాల్‌లోని అసన్‌సోల్ లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది. బీహార్‌లోని బెగుసరాయ్, మోతిహారి, ముంగేర్, భోజ్‌పూర్, సివాన్ వంటి నగరాలు. పశ్చిమ బెంగాల్, తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని పలు ప్రాంతాలు కూడా ఇదే స్థాయిలో వేడిని ఎదుర్కొంటున్నాయని పేర్కొంది.×వీణ ప్రకారం, ఏప్రిల్–జూన్ మధ్య దేశంలో సాధారణం కంటే ఎక్కువ హీట్ వేవ్ రోజులు ఉండవచ్చని అంచనా చేసింది.ప్రపంచ స్థాయిలో భారత్ రికార్డు: ప్రపంచంలో అత్యంత వేడి నగరాల జాబితాలో బీహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్ నగరాలు టాప్‌లో నిలిచాయని వాతావరణ శాఖ తెలిపింది. బిహార్లోని భాగల్పూర్, ఒడిశాలోని తాల్చేర్ , పశ్చిమ బెంగాల్‌లోని అసన్‌సోల్ లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది. బీహార్‌లోని బెగుసరాయ్, మోతిహారి, ముంగేర్, భోజ్‌పూర్, సివాన్ వంటి నగరాలు. పశ్చిమ బెంగాల్, తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని పలు ప్రాంతాలు కూడా ఇదే స్థాయిలో వేడిని ఎదుర్కొంటున్నాయని పేర్కొంది.ఏప్రిల్–జూన్ మధ్య దేశంలో సాధారణం కంటే ఎక్కువ హీట్ వేవ్ రోజులు ఉండవచ్చని అంచనా చేసింది.ఎండ తీవ్రత నుంచి రక్షణ: ఈ ఎండల తీవ్రత నుంచి జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు, ఆరోగ్య శాఖ అధికారులు ఈ సూచనలు చేస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండాలని. తేలికపాటి రంగు బట్టలు ధరించాలని సూచిస్తున్నారు. తలకు క్యాప్ లేదా తడి గుడ్డ కప్పుకోవడం చెంపలు, మెడ ఎండ తగలకుండా చూసుకోవాలని సూచిస్తున్నారు. ఎండ తీవ్రత నుంచి రక్షణ: ఈ ఎండల తీవ్రత నుంచి జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు, ఆరోగ్య శాఖ అధికారులు ఈ సూచనలు చేస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండాలని. తేలికపాటి రంగు బట్టలు ధరించాలని సూచిస్తున్నారు. తలకు క్యాప్ లేదా తడి గుడ్డ కప్పుకోవడం చెంపలు, మెడ ఎండ తగలకుండా చూసుకోవాలని సూచిస్తున్నారు.దాహం వేసినా వేయకపోయినా నీరు తాగాలని ఓఆర్ఎస్, నిమ్మరసం, మజ్జిగ వంటివి తీసుకోవడం ద్వారా డీహైడ్రేషన్‌ను నివారించవచ్చని సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, బయట పని చేసేవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు..తలనొప్పి, మూర్ఛ, వాంతులు, శరీరం వేడెక్కడం వంటి హీట్ స్ట్రోక్ లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు.దాహం వేసినా వేయకపోయినా నీరు తాగాలని ఓఆర్ఎస్, నిమ్మరసం, మజ్జిగ వంటివి తీసుకోవడం ద్వారా డీహైడ్రేషన్‌ను నివారించవచ్చని సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, బయట పని చేసేవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు..తలనొప్పి, మూర్ఛ, వాంతులు, శరీరం వేడెక్కడం వంటి హీట్ స్ట్రోక్ లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు

